విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
సోమవారం 28, ఏప్రిల్ 2025

చందనోత్సవానికి విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా విజయనగరం నుంచి వెళ్లే భక్తులు 15 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ నేడు పత్రికలో తెలిపారు. ఈ నెల 30 వ తేదీన బుధవారం ఉదయం 04:00 గం నుండి రాత్రి ట్రాఫిక్ క్లియర్ అయినంత వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. మరియు ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైనచో మరికొన్ని సర్వీసులను కూడా నడుపగలమని తెలిపారు. కావున భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఈ దేవదేవుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

మారిక గ్రామాన్ని ఆధానీకి అప్పగించొద్దు...

- ఆధానీ పవర్ ప్లాంట్ నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలి
- నేడు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి
- ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యకులు చల్లా జగన్

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కారకవలస పంచాయతీ శివారు గిరిశిఖ గ్రామమైన మారికను ఆదానికి అప్పగించోదని, ఆదాని పవర్ ప్లాంట్ నిర్ణయాన్ని వెనకకు తీసుకోవాలంటూ ఆదివారం మారికలో 105 కుటుంబాల యువకులు మహిళలు పిల్లా పాపలతో ఏపీ రైతు సంఘం జిల్లా నేత చల్లా జగన్ అధ్వర్యంలో పాతమారికలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలు చేశారు. ఈ సందర్భంగా చల్లా జగన్ మాటాడుతూ గుజరాత్‌కు చెందిన ఆధాని ప్రైవేట్ కంపెనీకి గిరిజనుల భూములను అప్పగించే నిర్ణయాన్ని ఖండించారు. మారిక గ్రామాన్ని, భూములను, ఇల్లును, బడిని, గుడిని వదులుకొనే ప్రసక్తే లేదని ప్రాణాలైనా ఇస్తాం కాని గ్రామాలని మాత్రం వదలమని గిరిజనులు ముక్తకంతతో నినదించారు. ఆధాని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్ణయాన్ని వెనకకు తీసుకొనేవరకు తాసిల్దార్ కార్యాలయం ముట్టడి చేయాలనీ నినాదాలు చేశారు. భూములను అప్పగించే నిర్ణయాన్ని వెనకకు తీసుకోకపోతే ప్రాణాలకు తెగించి పోరాటాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు. మారిక రెవిన్యూలో 35 సర్వే నెంబర్లు ఉంటే మొత్తం 32 సర్వే నెంబర్లలో ఉన్న భూమలు , ఇల్లులు,బడి,గుడితో పాటు గ్రామం చుట్టూ ఉన్న అటవీ శాఖ భూమి,కొండలు తీసుకోని గుజరాత్ కు చెందిన ఆధాని గ్రూప్‌కి చెందిన హైడ్రో పవర్ ప్లాంట్‌కి అప్పగిస్తాం అని చెప్పడం అన్యాయం అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్యాలకు ఆధాని మీద ఉన్న శ్రద్ద గిరిజనులపై లేకపోవడం అన్యాయం అన్నారు.మారిక గిరిజన గ్రామాన్ని ఆధాని కంపెనీకి అప్పగించే నిర్ణయం వెనకకు తీసుకోకపోతే జిల్లాలో ఉన్న మొత్తం గిరిజనులను ఏకం చేసి పోరాటం ఉధృతంచేసి ఆధాని కంపెనీని మారికలో కాలు పెట్టకుండా అడ్డుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పాటబోయిన పెంటమ్మ, జలారి వీరారాజు, పాలి సోమేశ్ కుమార్ గెమ్మెల బాబురావు, కిల్లో ఆనంద్ రామకృష్ణ, గెమ్మెల అప్పలనాయుడు బొబ్బిలి గణేష్ వెంకటరావు, శ్రీను, ఆశు కృష్ణ, అర్జున్ తదితరు పాల్గొన్నారు.

28 నుంచి వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-గుర్ల : స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 28 నుంచి జూన్ 6వరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్.బానుప్రకాశరావు ఎం.శ్రీనివాసురావు వీరి స్కూల్ విద్యార్థులచే వేసవి విజ్ఞన తరగతులు కథలు, కథనాలు... డ్రాయింగ్... ఇతర పేపర్ ఆర్ట్స్ మొదలగునవి ప్రతిరోజు ఉన్నందును విద్యార్థులకు వాటిని వినియోగించుకోవాలని వీటిలో గెలిపొందిన వారికి బహుమతులు జూన్-6 నా ముగింపు కార్యక్రమంలో ప్రముఖులచే అందచేస్తామని ఈఅవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. గ్రంధాలయ అధికారి పి.రామారావు పాల్గొన్నారు.

జామి : వేసవి శెలవులు నేపథ్యంలో విద్యార్థులకు వివిధంశాలలో జామి గ్రంథాలయంలో వేసవి విజ్ఞానశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని లైబ్రేరియన్ సోమునాయుడు తెలిపారు. పౌరగ్రంథాలయ శాఖ ,ఆంధ్రప్రదేశ్ వారి సౌజన్యంతో ఈనెల 28నుంచి వచ్చేనెల మే 6వ తేదీ వరకు జామి గ్రంథాలయంలో ఈశిబిరాలను నిర్వహిస్తా మన్నారు. పుస్తకపఠనం, చిత్రలేఖనం, ఆర్ట్‌తోపాటు వివిద రకాల అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

కష్టపడ్డవారికి నామినేటెడ్ పదవులు

చంద్రబాబు ప్రకటనతో చీపురుపల్లిలో నూతన ఉత్సాహం

విశాలాంధ్ర-చీపురుపల్లి : కష్టపడ్డ వారికే నామినేట్ పదవులను అందజేస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడంతో పాటు చీపురుపల్లి నియోజకవర్గం నుండి జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు వహస్తున్న కిమిడి నాగార్జునను వేదికపైకి ఆహ్వానించడంతో చీపురుపల్లిలోని కిమిడి నాగార్జున వర్గాలలో నూతన ఉత్సవం నెలకొంది. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 26న ఎచ్చెర్ల నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. కార్యకర్తలతోనే కార్యక్రమాలు భవిష్యత్తులో నిర్వహిస్తామంటూ ఆయన ప్రకటించారు. పార్టీలో కష్టపడినవారికి గుర్తింపు లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం ఎచ్చెర్ల నియోజకవర్గం కార్యకర్తల సమీక్ష సమావేశంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనితీరు ఆధారంగానే నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీలోనే సామాన్య కార్యకర్తలకు ఉన్నత పదవులు ఇవ్వటం జరిగిందనికొనియాడారు. భవిష్యత్తులో కార్యకర్తలతోనే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నేతలు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపుఅచ్చెన్నాయుడు, కే.శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, కిమిడి నాగార్జున,కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై మే 1న ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

విశ్రాంత రైల్వే జనరల్ మేనేజర్ రంపా సూర్య రాఘవరావు పిలుపు

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కారు తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, మేడే 1 జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు కార్మికులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విశ్రాంతి రైల్వే జనరల్ మేనేజర్ రంప సూర్య రాఘవరావు పిలుపునిచ్చారు. పనిగంటల తగ్గింపు, శ్రమదోపిడికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు రక్తాన్ని చిందించి నేటికీ 139 సంవత్సరాలకు చేరిందని అన్నారు. పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో 139వ మే డే దినోత్సవ వేడుకలు సంబంధించి కరపత్రాలను విడుదల కార్యక్రమం ప్రగతిశీల కార్మిక సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు తమటాల అప్పలనాయుడు, రాయితీ సత్యం అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతి రైల్వే జనరల్ మేనేజర్ రంప పాల్గొని మేడే జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో పజా కళా మండలి రాష్ట్ర నాయకులు తూముల సింహాచలం,పికె ఎస్ నాయకులు దాసరి వెంకట రమణ, కామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్‌లో దూసుకుపోతోంది

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్ లో దూసుకుపోతోందని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము వచ్చిన పది నెలల్లోనే ఎన్నికల హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటుంది అని అన్నారు. ఈనెల 26న శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల సేవ పథకం ప్రారంభం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని అన్నారు. సముద్ర వేట విరామ సమయంలో ఆర్థిక సాయం ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి రూ.20,000 అందజేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.1, 29,178 కుటుంబాలకు 258 లబ్ది చేకూరుతుందని అన్నారు. ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కోటమీ ప్రభుత్వం అన్నారు. పింఛన్ల పెంపు నుంచి అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఇప్పుడు కొత్తగా మరో పథకానికి శ్రీకారం చుదుతోంది అని అన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునే మతకారుల సేవలో సముద్ర పుత్రుల పేరుతో సాయం అందించ ఉందన్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకూడదనిచ్చేకార కుటుంబానికి 20వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. ఈనెల 26న శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెం గ్రామంలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయ వరపు చంద్రశేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, సర్పంచ్ గనివాడ సన్యాసినాయుడు, గణేషు తదితరులు

సాహిత్యం, కళలను ప్రోత్సహిస్తాం

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

'గంటేడ' రాసిన పాడుదుమా స్వేచ్ఛా గీతం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : సాహిత్యం, కళలకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తానని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం కళలకు పుట్టినిల్లు అని ఆయన పేర్కొన్నారు. గురజాడ, ద్వారం, ఘంటసాల, సుశీల లాంటి ఉద్దండులు నడయాడిన ఈనెల ఎంతో ప్రశస్తమైనదని కొనియాడారు. ప్రముఖ కవి గంటేడ గౌరినాయుడు రాసిన పాడుదమా స్వేచ్ఛా గీతం పుస్తకాన్ని, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ సాహిత్యాన్ని కళలను భవిష్యత్ తరాలకి అందించాల్సిన బాధ్యత అందరీ పైనా ఉందన్నారు. తమవంతుగా వీటిని నిరంతరం ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందని హామీ ఇచ్చారు. గంటేడ గౌర్నాయుడు రాసిన పుస్తకాన్ని జిల్లా పరిషత్ పాఠశాలల్లో, గ్రంథాలయాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఉత్తరాంధ్ర కవులు కళాకారులకు సముచిత గౌరవాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సాహితీ స్రవంతి నిర్వాహకులు చీకటి దివాకర్, చంద్రికారాణి ఆధ్వర్యంలో వారి కుమారుడు రవితేజ, కోడలు వైష్ణవి మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వినూత్నంగా ఈ సాహితీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్, కవి డాక్టర్ డివిజి శంకర్రావు, ప్రముఖ కవులు గంటేడ గౌర్నాయుడు, అట్టాడ అప్పలనాయుడు, ప్రముఖ వయోలిన్ విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ గేదెల సన్యాసమ్మ, పలువురు కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

'వికాస తరంగిణి ప్రజ్ఞ' ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : శ్రీశ్రీశ్రీ త్రిడండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి వారి మంగళ శాసనములతో విజయనగరం వికాస తరంగిణీ ప్రజ్ఞ వారి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పహాల్గం జరిగిన ఉగ్రవాదికి నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. యువ వికాస్ సభ్యులు భవాని శంకర్ మాట్లాడుతూ 27 మంది ప్రాణాలు కోల్పోయారు 12 మంది గాయాలతో

బాధపడుతున్నారు. మరణించిన వారు ఆత్మకు శాంతి కలగాలని, ఉగ్రవాదాన్ని నశింపచేయాలని అన్నారు. స్వామివారి ఆదేశాలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత, పిల్లలు పాల్గొనడం జరిగింది. స్వామి వారు ఎప్పుడు భారతదేశానికి యువత, పిల్లలు భావితరాలుగా ఉండాలని, భారతదేశానికి ప్రేమతో, బాధ్యతతో వ్యవహరించాలని స్వామివారు అంటుంటారని అన్నారు. జై శ్రీమన్నారాయణ విజయనగరం వికాస తరంగిణి ప్రజ్ఞ అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, యమ్.రవివర్మ, సంతోష్, గణేష్ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ కామరాజు, వికాస తరంగిణి విజయ, అరుణ, చంద్రిక శాఖల కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనకు చేయుత నివ్వండి

విశాలాంధ్ర-బొబ్బిలి : అంతర్జాతీయ రోటరీ సంస్థ ఆదేశాల మేరకు బొబ్బిలి రోటరీ క్లబ్ కొనసాగిస్తున్న పోలియో నిర్ములనకు నిధుల సేకరణ కార్యక్రమానికి చేయూత నివ్వాలని జిల్లా చైర్మన్ జె సి రాజు కోరారు. క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాస్ కార్యదర్శి ప్రవీణ్ లు ఆదివారం విరారాళ్ల సేకరణను కొనాసాగించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మెడికల్ ఏజెన్సీస్ యాజమాన్యం గెంబలి పుష్ప, శ్రీనివాసరావులు పోలియో నిర్మూలనకు ఐదు వేలరూపాయలను విరాళంగా అందించారు.ఈ నేపథ్యంలో గెంబలి శ్రీనివాసరావు మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పిల్లలు పోలియో వైరస్ బారిన పడతారని వైరస్ భారిన పడకుండా పిల్లలను కాపాడుకోవడం మనభాద్యతని ప్రతివారు బాధ్యతతో నిధులను సమకూర్చటంలో చేయూత నివ్వాలని కోరారు. జె సి రాజు మాట్లాడుతూ ఈ విరారాళ్ల సేకరణ కార్యక్రమం మరో 5 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు.ఐదు వందలు రూపాయలు విరాళంగా అందిస్తే 25 మంది చిన్నారులకు పోలియో చుక్కలు మందుకు చేయూతనందించిన వారవుతారని తెలియజేశారు. మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, ఆఫగనిస్థాన్ దేశాల్లో పోలియో వైరస్ బహిర్గతం అవుతుందని అక్కడ కూడా నిర్ములించటానికి అంతర్జాతీయ రోటరీ కృషి చేస్తూ నిధులను సేకరిస్తుందని అన్నారు. వీరితో పాటు, రామ కృష్ణ, కృష్ణ మోహన్‌లు పాల్గొన్నారు.

అదిగో స్థలాలు... ఇదిగో పట్టాలు!

- ఇళ్ళ స్థలాల లబ్దిదారులకు సినిమా చూపించిన రెవెన్యూ
- 206 మందికి లేఅవుట్ వేసి స్థలాలు అప్పగించని వైనం
- గత పాలనలో మంజూరైన పట్టాలపై నీలి నీడలు



విశాలాంధ్ర-జామి : గత వైసీపీ పాలనలో ప్రతీ ఒక్కరికి ఇంటి స్థలాలు ఉండాలనే లక్ష్యంతో నవరత్నాలు-పేదలు అందరికీ ఇల్లు పథకంలో భాగంగా ప్రతీ గ్రామంలోనూ జగనన్న కాలనీలను ఏర్పాటు చేసారు. కానీ గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు లేనివారికి మండలంలోని భీమసింగి పంచాయతీ పరిదిలోని చిల్లపాలెం కొండపై సర్వే నెం.330లో 4.60 ఎకరాలలో మొత్తం 206మంది లబ్దిదారులకు భారీ లేఅవుట్‌ను ఏర్పాటు చేసారు. అక్కడ అర్హులను గుర్తించి వారికి స్థలాలను ఇచ్చేలా ఏర్పాట్లు సైతం చేసారు. అందుకు తగ్గట్టుగా కొండను విశాఖ-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే వారికి మట్టి త్రవ్వకాలు నిమిత్తం లీజు ఇవ్వడంతో సదరు కాంట్రాక్టర్ పూర్తిగా కొండను చదునుచేసి మట్టిని తరలించుకుపోయారు. అనతరం అన్ని గ్రామాల నుంచి లబ్దిదారుల ఎంపిక సైతం జరిగిపోయింది, అలాగే నాటి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఫొటోలతో పట్టాలు కూడా రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నాయి. కానీ ఎందుకో రెవెన్యూ అధికారులు ఆలస్యం చేసారు. దీంతో ఎన్నికల కోడ్ అమలు కావడంతోపాటు కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఈలేఅవుట్ విషయం మరుగున పడిపోయింది.



కనీస దృష్టి సారించని కూటమి సర్కార్ : 206 మందికి గూడు కల్పించే ఈఅంశంపై స్థానిక కూటమి పెద్దలు, స్థానిక గజపతినగరం ఎమ్మెల్యేగా ఉన్న రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సైతం దృష్టి సారించకపోవడంతో లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. లేఅవుట్‌లో లబ్దిదారులలో ఎక్కువ మంది వైసీపీ వారే ఉన్నారనే అభియోగాన్ని టీడీపీ నేతలు చెబుతున్నారు. కానీ అందరినీ సమాన దృష్టితో చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికీ అనేకమంది అద్దె ఇళ్ళల్లో నెలవారీ అద్దెలు చెల్లించలేక తీవ్ర మనోవేదనతో జీవిస్తున్నారు.

మరిచిపోయిన రెవెన్యూ అధికారులు : వాస్తవానికి లబ్దిదారుల ఎంపికతోపాటు స్థలాలను అప్పగించే బాధ్యత పూర్తిగా రెవెన్యూ అధికారులే చూస్తారు. గతంలో ఆన్‌లైన్‌లో వచ్చిన ధరఖాస్తులను నాడు ఉన్న రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి లబ్దిదారుల జాబితాను తయారు చేసారు. లేఅవుట్ వేసిన అనంతరం నలుగురు తహశీల్దార్‌లు మారడం జరిగింది. కానీ లబ్దిదారులకు పట్టాలను, స్థలాలను అప్పగించడం జరుగలేదు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఉగ్రదాడుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దేశంలో ఉగ్రవాదులు కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం ప్రాంతంలో దాడులకు తెగబడి, భారతీయులపై కాల్పులకుపాల్పడడంతో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో అప్రమత్తమై, జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో ఆకస్మికంగా వాహన తనిఖీలు, లాడ్జిలు, హెరిటల్స్, పబ్లిక్ ప్రాంతాల్లోను తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 27న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో దాడులకు తెగబడిన నేపథ్యంలో రాష్ట్ర డిజిపి ఆదేశాలతో అప్రమత్తమై, జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా వాహనాలు, లాడ్జిలు, హెరీటల్స్, పబ్లిక్ ప్రాంతాలు, బస్టాండులు, రైల్వే స్టేషన్లులో తనిఖీలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 26న ఏక కాలంలో తనిఖీలు ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి, రైల్వే స్టేషన్లు, బస్టాండులు, ప్రధాన జంక్షన్లు వద్ద ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, అనుమానితుల బ్యాగులను తనిఖీ చేసామన్నారు. పోలీసుశాఖకు చెందిన స్నిఫర్ డాగ్స్, బాంబ్ డిస్పోజల్ బృందాలు ముఖ్య కూడళు ్, రైల్వే స్టేషన్లు, బస్టాండుల వద్ద బాంబ్లను గుర్తించే ప్రత్యేకమైన ఇక్విప్మెంట్‌తో తనిఖీలు చేపట్టారు. జిల్లాలోకి ప్రవేశించి ప్రధాన మార్గాలు, సరిహద్దు జిల్లాలకు వెళ్ళే ముగింపు ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల వద్ద పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టి, 615 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు లాడ్జిలు, హెరీటల్స్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, బస చేసే వ్యక్తులు ఎందుకు వచ్చింది, ఏ పని మీద వచ్చింది తెలుసుకొని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించి, అనుమానితుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ డివైజ్లతో తనిఖీ చేసి, వారి నేరచరిత్రను పరిశీలించారు. తనిఖీల్లో 13మంది వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి వివిధ పనుల మీద జిల్లాకు వచ్చి, లాడ్జిల్లో బస చేస్తున్నట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17 ప్రాంతాల్లో ఏంటి సేబిటేజ్ తనికీలు చేపట్టినట్లుగా తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, సంబంధిత సిఐలు, ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ బృందాలు, బి.డి.టీం బృందాలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీల నిర్వహణలో పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విద్యార్థులకు మేలు

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పుస్తక పఠనం వలన విద్యార్థి విద్యార్థులకు మేలు జరుగుతుంది అని స్థానిక గ్రంథాలయాధికారి తెలిపారు. ఆదివారం విద్యార్థులచే కథలు పుస్తకాలు, ఇతిహాస గ్రంథాలు, నీతి కథలు ఆధ్యాత్మక కథలు చదివించడం జరిగింది. పుస్తక పఠనం చేయడం వలన మంచి విజ్ఞానము వస్తుంది అని, పుస్తకం అనేది అతి విలువైనది అని ప్రతి రోజు ఎదో పుస్తకము చదివేల చూసుకోవాలి అని చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విధుర్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ధాన్యం, గడ్డి కుప్పలు

విశాలాంధ్ర-బాడంగి : మండల కేంద్రమైన బాడంగిలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ధాన్యం గడ్డి కుప్పలు దగ్ధం అయ్యాయని ఫైర్ ఆఫీసర్ రాంబాబు తెలిపారు. మరడాన చంద్రు నాయుడు మరడన సింహాచలం కు చెందిన నాలుగు గడ్డివాములు 10: క్వింటాలు ధాన్యం అగ్నికి ఆహుతి అయ్యాయి. అదేవిధంగా గొట్టాపు గోవింద కూ చెందిన రెండు గడ్డివాములు 20 క్వింటాలు ధాన్యం, అదేవిధంగా అంబటి తవిటి నాయుడు చెందిన గడ్డివాములు నాలుగు క్వింటాల ధాన్యం ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక వాహనం రావడంతో పెను ప్రమాదం తగ్గిందని ఆయన తెలిపారు.

గ్రంథాలయంలో నేటి నుండి వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-బాడంగి : విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశాలు మేరకు బాడంగి గ్రంథాలయంలో 28 నుండి 2025 జూన్6 వరకు మొత్తం 40రోజులు పాటు ప్రతీ రోజు ఉదయం 8గంటల నుండి 11గం.ల వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని గ్రంథాల అధికారి దుర్గ ప్రసాద్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులందరూ ఈ వేసవి విజ్ఞాన తరగతులను వినియోగించుకోవాలి అని గ్రంథాలయాభివృద్ధికి పాటుపడే పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రవి మరియు ఉపాధ్యాయులు కోరారు.

కారు, వ్యాను ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలోగల కోమటిపల్లి మరడాం గ్రామాల మధ్య ఆదివారం తెల్లవారు జామున కారు వ్యాను ఢీకొన్న ఘటనలో తూర్పు గోదావరి జిల్లా పెనకనమట్ట గ్రామానికి చెందిన పల్లి సురేష్ బాబు(45) జీడి పిక్కల వ్యాపారం రిత్యా పార్వతీపురం-విజయనగరం వైపు వస్తుండగా కార్ నెంబర్ ఏపీ 37 సి.వి 5737 నెంబర్‌తో వ్యాను కారు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయని బూర్జివలస ఎస్సై ఎస్.రాజేష్ తెలియజేశారు. గాయపడిన వారిని విజయనగరంలో ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించి. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర ➤ విజయనగరం
పేజి : 2
సోమవారం 28, ఏప్రిల్ 2025

శాంతియుతంగా పండుగ జరగాలి : తహసీల్దార్

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామ దేవత పండుగ పురస్కరించుకొని తహసీల్దార్ హేమంత్ కుమార్ వారి ఆదేశానుసారం మండల రెవెన్యూ అధికారి మరియు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామం నకు వెళ్లి గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలతో సమావేశమై పండుగ శాంతియిత వాతావరణంలో జరగాలని, అలాగే గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా చూడాలని గ్రామ పెద్దలను మరియు ప్రజలను కోరారు.

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యని పరిష్కరించడమే నా ధ్యేయం : గొంప కృష్ణ

పార్లమెంట్ సభ్యులు భరత్, గొంప కృష్ణ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాజంలో గొంప కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను నివారించి ప్రతి యువతి యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించడమే దృఢ సంకల్పంగా పనిచేస్తానని కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా 29వ తారీకు మంగళవారం పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ ఆధ్వర్యంలో గీతం కాలేజ్ ఆవరణలో అమర్రాజన్ సంస్థ యందు ఉద్యోగ అవకాశాలు కొరకు ఎస్.కోట నియోజకవర్గం నుండి సుమారు 500 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేస్తూ ఈ అవకాశాన్ని నిరుద్యోగ ఓం ఒక యువత వినియోగించుకోవాలని గొంప కృష్ణ తెలియజేశారు. ఈ ఉద్యోగ అవకాశాల కొరకు 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ చదువుకున్న విద్యార్థులు గొంప కృష్ణ గాని ఎస్ కోటలో ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న శ్రీ భరత్ వారి కార్యాలయానికి గాని హాజరయ్యి గాని ఆన్లైన్ అప్లికేషన్ https://bit.ly/AmarrajaatGITAM) ద్వారా అప్లై చేసుకుని తద్వారా 29వ తారీకు మంగళవారం అప్లై చేసుకున్నటువంటి రిఫరెన్స్ ఐడి ద్వారా ఈ ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, లగుడు రవి కుమార్ జామి టీడీపీ మండలం పార్టీ అధ్యక్షులు, గొంప వెంకటరావు ,వేపాడ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, జుత్తాడ రామసత్యం శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ, ఆడారి రమేష్ %ూ%.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ, మాదిబోయిన మంగరాజు ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు,గనివాడ సన్యాసి నాయుడు వినాయకపల్లి సర్పంచ్, కోరుకొండ శ్రీనివాస్ రావువసి మాజీ సర్పంచ్, జనపురెడ్డి ఈశ్వరరావు,గొర్లి నాగరాజు, ఏడువాక రమణ ఎక్స్ ప్రెసిడెంట్ దేశపాత్రునిపాలెం, మండల పార్టీ కార్యదర్శి వల్లపు ఈశ్వరరావు , తూరిబిల్లి శ్రీరాములు మరియు శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయుకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దిశా దశ మారనున్నది

శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు, అదితి గజపతి రాజు

విశాలాంధ్ర - విజయనగరం పోర్ట్/చీపురుపల్లి/వంగర : కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకార కుటుంబాల్లో వెలుగులు నిండాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల్లో హామీ మేరకు, మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిడం కూటమి ప్రభుత్వానికి నిదర్శనన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి, విడుదల చేయడం జరిగిందన్నారు. దీనిపల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259కోట్ల లబ్ధిచేకూరిందని ఆయన పేర్కొన్నారు. మత్స్యకార గ్రామాలకు టీడీపీకి అండగా నిలబడ్డాయి అన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం కళా వెంకట్రావు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టింది అన్నారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము అన్నారు. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చాము అని తెలిపారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తు కుటుంబాల్ని ఆదుకుంటున్నామన్నారు.వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తు మత్స్యకారులకు భరోసాగా నిలిచామన్నారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది అని ఆయన వివరించారు. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయి అందువలన మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది అని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయాన్ని రూ.20,000/- లకు రెట్టింపు చేయడం జరిగిందని, అందుకోసం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామంలో నిర్వహించిన మత్స్యకార సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల ను విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు తెలిపారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు చేయడం జరిగింది, అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామని, మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామని, వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు.

చోడవరంలో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - చోడవరం : ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి చోడవరం సీఐ అప్పల రాజు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తు న్నారు. జమ్మూ కాశ్మీర్లో పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో చోడవరంలో లాడ్జిలు మరియు హెూటల్స్ బస్టాండ్లు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో అనుమానితుల కోసం తనిఖీలు చేపట్టినారు. మరియు వాహనాలను కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అపరిచితులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

వేట నిషేధ సమయానికే మత్స్యకార భరోసా పంపిణీ

టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధ సమయానికే మత్స్యకార భరోసా అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పెంటకోట గ్రామంలో మత్స్యకార భరోసా పెంపు, పంపిణీ పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి వంగలపూడి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ మత్స్యకార భరోసా రూ. 20 వేలు పెంపు ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. మత్స్యకార భరోసా రూ.20 వేలకు పెంచుతామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు. మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని పెదిరెడ్డి చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, చింతకాయల రాంబాబు, పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు, గేదెల అప్పలరాజు, గోవిందు, చేపల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధానికి మేము సైతం సిద్ధం

మాజీ సైనిక సంక్షేమ సంఘ నాయకులు మురళీధర్

విశాలాంధ్ర - చీపురుపల్లి : భారత్ పాకిస్తాన్ల మధ్య యుద్ధమే అనివార్యమైతే మాజీ సైనిక ఉద్యోగులుగా తాము సైతం సిద్ధంగా ఉన్నామని మాజీ సైనిక ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఈసీ మెంబర్ కాపు రోజు మురళీధర్ రావు ఆదివారం నాడు విలేకరులకు తెలిపారు. చీపురుపల్లిలో ఆయన విలేకరులత మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఉగ్రవాద శక్తులను అడ్డుకోవడానికి మాజీ సైనిక ఉద్యోగులుగా తాము కూడా కదనరంగంలో దిగడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగావున్న మాజీ సైనికులు సైతం తిరిగి సైన్యం లో చేరటానికి సిద్ధం అన్నారు. ఒక్క పిలుపు ప్రధాని ఇ స్తే చాలు కదన రంగానికి మేము సైతం సిద్ధం అని పిలుపునిచ్చారు.

చిన్నంనాయుడు కన్నుమూత



విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో పెరుమాలి వైసీపీ సీనియర్ నాయకులు చొక్కరి చిన్నంనాయుడు గత కొన్నేళ్లుగా ఎస్విఆర్ మామిడికాయల డిపోలో గుమస్తాగా పనిచేస్తు రెడ్డీలకు మామిడికాయాల వ్యాపారంకు ఆదర్శంగా నిలిచిన చిన్నంనాయుడు ఆదివారం ఉదయం కన్నుమూసారు. వై సి పి సీనియర్ నాయకులు ను పరామర్శించిన బొబ్బిలి వైసీపీ మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు వారి కుటుంబాన్ని ఓదార్చి మావంతు సహకారం ఎప్పుడు ఉంటుంది అని తెలిపారు. ఆయన స్వర్గస్తులు అవ్వడం తో మామిడి కాయల రైతులు ఆవేదం వ్యక్తం చేశారు. అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

ఎన్.గజపతినగరంలో ఘనంగా ఎర్నిమ్మ పండుగ

విశాలాంధ్ర-దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలో ఎన్.గజపతి నగరం గ్రామంలో ఆదివారం ఎర్నిమాంబ అమ్మవారి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు సూర్యోదయానికి ముందు నుంచే ఎర్నమ్మ ఆలయానికి వచ్చి దర్శించుకున్నారు.భక్తులు అమ్మవారి కి పసుపు, కుంకుమ, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరి పై ఉండేలా,అంతా ఆయురారోగ్యాలు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి. కిలపర్తి భాస్కరరావు, రైవాడ డ్యాం చైర్మన్ పోతల పాత్రినాయుడు,కోమర బాబురావు, డి.దేమునాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక వేసవి వినోద శిబిరాన్ని డిప్యూటీ డీఈఓ సందర్శన

విశాలాంధ్ర-బొబ్బిలి : జన విజ్ఞాన వేదిక, గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బొబ్బిలిలో జరుగుతున్న వేసవి వినోదం శిబిరంలో డిప్యూటీ డీఈఓ మోహన్‌రావు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో అనేక అంశాల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథం కల్పించడం కోసం చేస్తున్న ఈ ప్రయత్నంలో విద్యార్థులు సఫలీకృతులు కావాలని అన్నారు.నైతిక విలువలు,మానవీయ కోణం,సోదరి భావం పెంపొందించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముట్నూరు వేణు రాష్ట్ర నాయకులు విజయగౌరి, గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు రమణమూర్తి, రిసోర్స్ పర్సన్‌లు, స్వామి నాయుడు, గౌరు నాయుడు, మల్లేశ్వరరావు, శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, రమేష్, ప్రసన్న కుమార్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో ప్రజా సంకల్ప వేదిక జిల్లా కమిటీల నియామక సభ

విశాలాంధ్ర-బొబ్బిలి : ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సంకల్ప వేదిక సంస్థ జిల్లా కమిటీల నియామకం జరిగింది.. విజయనగరం జిల్లా మానవహక్కుల కమిటీ అధ్యక్షురాలు గోనా మానస అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ జి.భవ్యా రెడ్డి పాల్గొన్నారు. కాశ్మీర్ లో ఉగ్రదాడిలో మరణించిన వారికి సంఘీభావం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం, డీఎస్పీ భవ్యా రెడ్డి మాట్లాడుతూ, మానవహక్కుల ప్రాధాన్యతను గురించి వివరించి, సమాజ శ్రేయస్సుకై పనిచేస్తున్న ఈ సంస్థను అభినందించారు. ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి, ఉత్తరాంధ్ర రీజినల్ ఇంచార్జ్ బంగారురాజు, ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి, జనరల్ సెక్రటరీ, మీడియా జర్నలిజం రాష్ట్ర అధ్యక్షులు పాటూరి నరేష్, జిల్లా ఇంచార్జ్ బలగ ఆదిత్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి కార్యకర్తను గండి రవికుమార్ పరామర్శ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఇరువాడ పంచాయతీ, గణపతినగరం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్త సాలపు రాము సుమారు 20 రోజులు నుండి అనారోగ్యం తో ఇబ్బంది పడుతూ ఇంటివద్దనే ఉంటున్న విషయం తెలుసుకున్న పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవికుమార్ ఆదివారం సాలాపు రాము ఇంటికెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఆయనతో స్థానిక సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి కనకరాజు, సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధిడ్డం ప్రసాద్, మాజీ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు, ఐ డి బాబు, సంద్రనా అప్పారావు, దాడి సత్యనారాయణ, మంగబాబు, సూకరాజు, కర్రి తాతారావు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు .

ఆర్య వైశ్య సంఘ ఆధ్వర్యంలో కాశ్మీరు ఘటనకి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాశ్మీరులో జరిగిన ఉగ్రవాదులు పర్యాటకులపై విఘరించిన కాల్పులలో మరణించిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని ఇలాంటి హింసాయిత కార్యక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేస్తూ పట్టణంలో దేవి జంక్షన్ నుండి స్థానిక ఆర్టీసీ డిపో వరకు కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నానాజీ మాట్లాడుతూ ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడి దారుణమైనదని ఇకపై కాశ్మీర్ జమ్మూ ప్రాంతాలను పర్యటించడానికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలియజేశారు పటిష్టమైన చర్యలను చేపట్టే ఉగ్రవాద దాడులను చేసినవారిని ఉరి తీయాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసవి యువజన సంఘం సభ్యులు పొట్నూరు అప్పలరాజు చెక్క కిరణ్ కుమార్, బాలనాగు శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పల విజయకుమార్, పూర్వాధ్యక్షులు వేమూరి శ్రీనివాస్ రీజనల్ సెక్రటరీ ఆదిమూలం హరీష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు కొల్ల వెంకటేష్ తోటసేనయ్య కోదేటి వెంకట సత్యనారాయణమూర్తి, మెగా అధ్యక్షులు పచ్చి కోళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.